https://vijayamdaily.com

# విజయం

పేజీలు : 6

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

గురువారం/జనవరి/5/2023

https://vijayamdaily.com

# ప్లాన్-బీ దిశగా పొంగులేటి





- ఆ పార్టీ వైపు అడుగులు గురువు చూపిన దారిలో కసరత్తు
- రాష్ట్ర రాజకీయాల్లోనే చక్రం తిప్పే అవకాశం
- ఆసక్తిగా చూస్తున్న పొంగులేటి అభిమానులు, వర్గీయులు
- పొంగులేటి వ్యూహమేంటి..? పార్ట్-2

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

నా దారి రహదారి..నా రూటే సఫరేట్ అంటూ సినినటుడు రజనికాంత్ సినిమా డైలాగ్ ఉన్నట్లుగానే మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా నా రూటే సపరేట్ అన్నట్లుగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోంది.. ఒక వైపు అధికార పార్టీలో ఉన్నప్పటికి.. మరో వైపే ఒంటరి రాజకీయం కొనసాగిస్తున్నారు.. బలమైన కార్యకర్తల అండ ఉన్నప్పటికి నాయకత్వ బలం ఉన్నా అధినాయకత్వ మద్దతు లేక... అధికార పార్టీలో ఆయన ఆకాశంలో తొక చుక్కగా మారిపోయారు. రోజులు గడుస్తున్న.. ఎన్నికలు ముంచుకోస్తున్న ఆయన దారి ఎటువైపో ఎవరికి అర్థం కానీ పరిస్థితి ఏర్పడింది..ఆయనను నమ్ముకుని గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయం చేస్తున్న కార్యకర్తలు, నాయకులకు పొంగులేటి స్ట్రాటజీ ఎవరికి అర్థం కావడం లేదు.



మిగతా 2లో..

# విద్వేషాలు పెంచే రాజకీయాలు తగవు..

- అభివృద్ధి, భవిష్యత్ దృష్ట్యా బీజేపీ ఎదుగుదలతో నష్టం
- జిల్లాలో ఆశించిన అభివృద్ధి లేదు..
- పారిశ్రామికంగా ముందుకు వెళ్లాలి
- పోడు సర్వేలో చాలా లోపాలు ఉన్నాయి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

"అధికారం పదవి వస్తాయి... పోతాయి.. కానీ మనుషుల మధ్య ద్వేషాలను పెంచే రాజకీయాలను మాత్రం ఎవరూ ఆశ్రయించవద్దని" సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో లేక ఇతర పేర్లతో హడావిడి చేసిన మిత్రులందరూ తనకు గౌరవనీయులే అన్నారు. ఒకప్పుడు తాము వారికి సహకరించిన వాళ్ళమేనని చెప్పారు. కొన్ని తాత్కాలిక ప్రయోజనాలను ఆశించి.. ఖమ్మం సంస్కృతి ఇక్కడున్న విలువలను కలుషితం చేసే నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. స్థానిక సుందరయ్య భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. అభివృద్ధి, భవిష్యత్తు దృష్ట్యా బిజెపి ఎదుగుదల నష్టదాయకం అన్నారు. రాష్ట్రంలో ముస్లింలు ఎక్కువగా ఉన్న సమాజం మనదని, అటువంటి చోట బీజేపీ పెరిగితే ఘర్షణ

మిగతా 2లో..



# పొంగులేటికి బిగ్ షాక్

-సెక్యూరిటీని తగ్గించిన తెలంగాణ ప్రభుత్వం -ఇటీవలే సంచలన వ్యాఖ్యలు చేసిన మాజీ ఎంపీ

-'కారు' దిగుతాడేమోనని కక్ష్య సాధింపంటున్న పొంగులేటి వర్గీయులు

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి సెక్యూరిటీ కుదించి తెలంగాణ ప్రభుత్వం.. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఎంపీగా ఓటమి చెందిన నాటి నుంచి ఇప్పటి వరకు 8ం8(పైలెట్ వాహనంలో కలిపి) సెక్యూరిటీ కల్పిస్తుండగా, ఇక నుంచి కేవలం 2ం2 కు తగ్గింపు చేశారు. అందుకు కారణాలు ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. పైగా అసలేం జరుగుతోందో తెలియరాలేదు.అయితే ఇటీవలే జనవరి 1న ఖమ్మంలోని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో ఆత్మీయ సమ్మెళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వేలాధి మంది పార్టీ కార్యకర్తలు, అభిమానులు,

మిగతా 2లో..



# ప్లాన్-బీ దిశగా పొంగులేటి

(మొదటిపేజీ తరువాయి)

గ్రామీణ ప్రాంత నాయకత్వానికి స్థానిక ఎమ్మెల్యేల చేత అవమానాలను ఎదుర్కోవాల్సి వస్తోం ది.. అయినప్పటికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాత్రం రాజకీయ స్ట్రాటజీ ఫాలో అవుతున్నట్లుగా కనిపిస్తోంది..

రాష్ట్ర రాజకీయాల్లో జరుగుతున్న పరిణామాలను క్షణంగా పరిశీలిస్తున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దేశ, రాష్ట్ర భవిష్యత్ రాజకీయ పరిణామాల ద్రుష్ట్య అద్భుతమైన వ్యూహాన్ని రచిస్తున్నట్లు కనిపిస్తోంది.. గురువు బోధనలను ఒంటభట్టించుకుంటున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అతికొద్ది రోజుల్లోనే సంచలన నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.. భవిష్యత్ కార్యాచరణ పై కసరత్తు చేస్తున్న పొంగులేటి.. రాష్ట్ర రాజకీయాలనే మార్చే నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం లేకపోలేదు.. అందులో భాగంగానే నూతన సంవత్సర వేడుకలను అసరగా చేసుకుని రాజకీయ భవిష్యత్ పున:నిర్మాణానికి నాంది ఫలికిన పొంగులేటి తన దశను మార్చే నిర్ణయాన్ని ప్రకటించేందుకు కసరత్తు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.



**పొంగులేటి ఆ వ్యాఖ్యలు ఎందుకు చేశారు..?**

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన రాజకీయ వ్యాఖ్యలు చాలా హాట్ టాఫిక్ గా మారిపోయాయి. ఆయన చేసిన వ్యాఖ్యలు వెనక అంతర్యమేంటో..? ఎవరికి అర్థం కావడం లేదు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారుతున్నడా..? పార్టీ మారకుండా వేచి చూసే దోరణిలో ఉన్నాడా..? అనేది ఎవరికి అంతుచిక్కని అంశంగా మారింది.. ఆయన రూటే సపరేట్ అన్నట్లుగా ప్రకటన చేశారు. కాగా ఆయన వ్యాఖ్యలు వెనక ఓ రహస్యమే దాగి ఉందని తెలుస్తోంది. ఆయనతో పాటు ఆయన తో పనిచేసే నాయకుందరు పోటీ చేస్తారని చెప్పడం వెనకాల అద్భుతమైన వ్యూహం దాగి ఉన్నట్లు చర్చ జరుగుతోంది.. ఆయన ఇప్పటికే ఆ పనిలో నిమగ్నమైనట్లు సమాచారం. అందుకు గాను ఆయనకు అత్యంత దగ్గరుండే సన్నిహితులను కలిసి మాట్లాడినట్లు తెలుస్తోంది.

**బీఆర్ఎస్ లో ఖాళీ ఉందా..?**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ కుండా నిండి పొంగిపోర్లే పరిస్థితిలో ఉంది. ఉమ్మడి ఖమ్మంలో పది అసెంబ్లీ స్థానాలు, ఒక ఎంపీ స్థానం ఉండగా,అందులో మూడు అసెంబ్లీ, ఒక ఎంపీ జనరల్ స్థానం, రెండు ఎస్సీ రిజర్వేషన్ కాగా, ఐదు స్థానాలు ఎస్టీ రిజర్వేషన్ తో ఉన్నాయి. అందులో రెండు స్థానాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలుండగా, 8 అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ నేతలు ఉన్నారు. అక్కడ ప్రస్తుతం ఓడిపోయిన ఎమ్మెల్యేలు కూడా బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారు. ఇక స్థానిక ఎంపి కూడా బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారు. ఇందులో ప్రస్తుతం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి స్థానం దొరకడం కష్టంగా ఉన్న సందర్భంలో ఆయన వర్గీయులకు టిక్కెట్లు వచ్చే అవకాశం బీఆర్ఎస్ పార్టీలో ఉందా.?? అంటే అది కష్టమేనని అంటున్నారు.. ఇలాంటి సమయంలో ఆయన పోటీ చేయడమే కష్టంగా ఉంది.. పైగా ఆయన తో పాటు ఆయన వర్గీయులు కూడా పోటీ చేస్తారని ప్రకటించడం వెనకాల అసలు కథ ఏంటో, పొంగులేటి వ్యూహమేంటో ఎవరికి అర్థం కావడం లేదు..

**బీఆర్ఎస్‌లో పొంగులేటికి సీటు స్థానం ఉందా..?**

వైఎస్ఆర్ టీపీ పార్టీ నుంచి తొలిసారి ప్రజాప్రతినిధిగా, తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాకు తొలి ఎంపీగా గెలిచిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆ తరువాత టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎంపీగా సిట్టింగ్ అయినప్పటికి సీఎం కేసీఆర్ టీడీపీ నేతగా ఉన్న నామా నాగేశ్వరరావును పార్టీలో చేర్చుకుని టిక్కెట్ ఇచ్చారు. దీంతో పొంగులేటికి సీఎం కేసీఆర్ హ్యాండ్ ఇచ్చినట్లైంది.. అయితే ఒంటరిగా పోటీ చేస్తారని, ఇతర పార్టీలోకి వెళ్తారని అందరు భావించినప్పటికి ఆయన వెయిటింగ్ చేశారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నారు. ఆ తరువాత ఎమ్మెల్సీ, రాజ్యసభ ఎన్నికల్లో కూడా ఆయనకు అవకాశం ఇవ్వలేదు. దీంతో మరో సారి పార్టీ మారే కథ తెరపైకి వచ్చింది.. కానీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అదిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉన్నారు. ఇక అసలు విషయానికి వస్తే పొంగులేటి దశదిశను మార్చే ఎన్నికలు మరో ఏడాదిలో జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో పోటీ చేయకపోతే రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది. ఈ విషయం తెలుసుకున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కచ్చితంగా పోటీ చేయాలని నిర్ణయించారు. అయితే బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసే అవకాశం లేదు..? మరీ ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారా..?అని అనుకుంటుండగా కచ్చితంగా ఆయన ఓ వ్యూహాత్మకమైన అడుగు వేయబోతున్నారు..

**ప్లాన్-బీ తప్పదా..?**

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన రాజకీయ భవిష్యత్ కోసం ప్లాన్ బీ సిద్ధం చేసినట్లు కనిపిస్తోంది.అతిత్వరలోనే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఒకే సారి రెండు పార్టీలకు షాక్ ఇచ్చే నిర్ణయాన్ని ప్రకటించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ ప్లాన్ అమలు చేసే యోచనలో పొంగులేటి నిమగ్నమైనట్లు సమాచారం. మొత్తం నాలుగు అంశాలను పరిగణంలోకి తీసుకున్న పొంగులేటి ఆ నాలుగింటిలో ఏదో ఒక్కటి పైనల్ చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు కనిపిస్తోంది. అందులో భాగంగానే ఈ నాలుగు అంశాలపై సర్వే చేయించినట్లు కూడా తెలుస్తోంది. దీంతో సీనియర్ జర్నలిస్టులతో కూడా చర్చలు జరుపుతున్నట్లుగా సమాచారం. ముఖ్యంగా 1) వైసీపీ పార్టీని తెలంగాణ రాష్ట్రంలో తిరిగి నడిపించడం.. 2) బీజేపీ పార్టీలోకి వెళ్లడం 3) టీఆర్ఎస్ పార్టీలో ఉంటూ కొత్తగూడెం టికెట్ తీసుకోవడం,ఇద్దరికి టికెట్ ఇప్పించుకోవడం..4) కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడం. ఈ అంశాలను పరిగణంలోకి తీసుకున్న పొంగులేటి రాజకీయ భవిష్యత్ పై సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ నాలుగు అంశాలను ఆయన గురువు ముందు ఉంచినట్లు తెలుస్తోంది. ఆయన ఏదో ఒక్కటి ఫైనల్ చేస్తే ఆ దిశగా అడుగులు వేసేందుకు పొంగులేటి సిద్దమైనట్లుగా విశ్వసనీయ సమాచారం. అయితే మొదటిది అమలు చేయాలంటే ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఒప్పుకునే అవకాశం లేకపోలేదు. ఏపీలోనే రాజకీయాలు చేయాలనుకుంటున్నట్లు ఈ సారి తెలంగాణలో పోటీ వద్దని చెప్పినట్లుగా తెలుస్తోంది. ఇక బీఆర్ఎస్ పార్టీలో కొనసాగలంటే ఆయనతో పాటు ఆయనను నమ్మిన నేతలకు టిక్కెట్లు వచ్చే పరిస్థితి లేదు. అంతేకాకుండా తీవ్రంగా అవమానిస్తున్న పరిస్థితి కూడా బీఆర్ఎస్ పార్టీలో కనిపిస్తుంది. ఈ నాల్గింటిలో నాల్గొవ అంశంను పూర్తిగా పక్కనబెట్టే అవకాశం లేకపోలేదు. దీంతో మూడవ అంశాన్ని పరిగణంలోకి తీసుకుంటారని తెలుస్తోంది. ఆ పార్టీలోనైతేనే ఆయనతో పాటు ఆయనను నమ్ముకుని తిరుగుతున్న వారికి టిక్కెట్లు వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీ మారడం, వారు తిరిగి చేరే పార్టీ నుంచి ఆయన వర్గీయులందరికి టిక్కెట్లు ఇప్పించుకోవడమే లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తున్నట్లు కనిపిస్తోంది. బీఆర్ఎస్ పార్టీలో టిక్కెట్ వచ్చే అవకాశం లేకపోవడంతో ఫ్లాన్ బీ ని అమలు చేసే యోచనలో ఉన్నట్లు కనిపిస్తోంది. ఈ విషయంపై రాజకీయ గురువైన ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డితో కూడా చర్చించినట్లు తెలుస్తోంది. ఆయన కొన్ని సలహాలు ఇచ్చినట్లుగా ప్రచారం జరుగుతోంది.అంతే కాకుండా ఆయనకు అత్యంత సన్నిహితులు, జర్నలిస్టులతో కూడా చర్చిస్తున్నట్లు సమాచారం. చూద్దాం ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నాడో..? రాబోయే రోజుల్లో ఏ పార్టీకి షాక్ ఇవ్వబోతున్నారో..? ఎలాంటి సంచలన నిర్ణయం తీసుకుంటారో..? వేచి చూడాల్సిందే..?

# పొంగులేటికి బిగ్ షాక్

(మొదటిపేజీ తరువాయి)

నాయకులు హాజరైయ్యారు. ఆ జనం రాకను చూసి ఉబ్బితబ్బుబ్బిపోయిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. అధికార పార్టీలో ఉన్నాం.. ఎంపీగా టిక్కెట్ ఇవ్వకపోయిన, ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వకపోయిన ఆ పార్టీలోనే ఉన్నప్పటికి పార్టీ అదిష్టానం మనకేం చేసిందో ప్రజలందరికి తెలుసు. నాతో కలిసి పనిచేసేవారికి మరింతగా తెలుసు. అందుకే అతి త్వరలోనే అందరు అశ్ఛర్యపోయే ప్రకటన చేస్తాను. వచ్చే ఎన్నికల్లో నేను పోటీ చేస్తా.. నాతో పాటు టిక్కెట్ ఆశీస్తున్న ప్రతి ఒక్కరికి టిక్కెట్ ఇప్పించే బాధ్యత నాదేనని కచ్చితంగా పోటీ చేస్తామని అన్నారు. దీంతో ఆయన వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపాయి. అవి కాస్త పార్టీ అధినేత సీఎం కేసీఆర్ వద్దకు చేరినట్లు కనిపిస్తోంది. దీంతో స్పందించిన నాయకుడు సెక్యూరిటీని తగ్గించారు. ఆయన వ్యాఖ్యలు చేసిన రెండు రోజులకే సెక్యూరిటీని తగ్గించడంపై పెద్ద దుమారమే లేస్తోంది.

**తెలంగాణ సర్కార్ పై మండిపడిన పొంగులేటి వర్గీయులు**

నాలుగున్నరేళ్ల తన ఆవేదనను చెబితేనే అధికార పీఠాలు కదులుతున్నాయి. పొంగులేటిపై ప్రతీకార చర్యలు మొదలయ్యాయి. పార్టీ మారుతాడేమో..! తమకు ప్రత్యర్థి అవుతాడేమో..! అనే ఆందోళన కొందరికి వణుకు పుట్టిస్తోంది. ఆ భయం తాలూకు ప్రతి చర్యలు కనిపిస్తున్నాయి. పొంగులేటి భద్రతను కుదిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. శీనన్న గట్టిగా మాట్లాడిన ప్రతిసారీ ఏదో ఒక రకంగా ప్రతీకారం తీర్చుకోవడం రివాజుగా మారింది. గతంలో పొంగులేటి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను రాత్రికి రాత్రి తొలగించారు. ఇప్పుడు భద్రతను కుదించారు. అధికారం శాశ్వతం కాదు.. ఆత్మీయత, అభిమానం ముందు అవన్నీ దిగదుడిపే..! జన నేతను ఎవరూ ఏమి చేయలేరు. అయితే ఇది కచ్చితంగా రాజకీయ కుట్రలో భాగమేనని పొంగులేటి వర్గీయులు ఆరోపిస్తున్నారు. కారుదిగిపోతారేమోననే భయంతో బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ ఇలాంటి నిర్ణయం తీసుకుంటున్నారని, పొంగులేటి కి సెక్యూరిటీ అవసరం లేదన్నారు. ఆయన్ను కాపాడుకునే బాధ్యత మాపై ఉంటుందని పొంగులేటి వర్గీయులు చెబుతున్నారు.



# విద్వేషాలు పెంచే రాజకీయాలు తగవు..

(మొదటిపేజీ తరువాయి)

తలెత్తే అవకాశం ఉందన్నారు. కాబట్టి అటువంటి ధోరణులను ఎవరూ అనుమతించకూడదని తన అభిప్రాయంగా చెప్పారు. ఖమ్మం జిల్లా రాజకీయాల్లో ప్రత్యేకత ఉందన్నారు. రాష్ట్రమంతా ఒక ఆలోచన చేసినప్పుడు కూడా ఖమ్మం జిల్లా ప్రత్యేక ఆలోచన చేసిందన్నారు. చైతన్యం చాటిందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మహాసభల తర్వాత ధోరణులు, వార్తలను చూస్తుంటే తన అభిప్రాయం పంచుకోవాలనే ఉద్దేశంతోనే ఈ సమావేశం ఏర్పాటు చేశానన్నారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో హడావిడి చేసిన మిత్రులందరూ తనకు గౌరవనీయులైన అన్నారు. ఒకప్పుడు వారికి తాము సహకరించిన వాళ్లమేనని తెలిపారు. కానీ వారు బీజేపీ, కాంగ్రెస్ లకు పోతున్నారని వార్తలు వస్తున్నాయన్నారు. ఈ చర్చ చూసినప్పుడు మిత్రులకు, ప్రజానీకానికి ఓ అప్పీల్ చేయదల్చానన్నారు. కొన్ని తాత్కాలిక ప్రయోజనాలు ఆశించి ఖమ్మం సంస్కృతిని, ఇక్కడున్న విలువలను కలుషితం చేసే నిర్ణయాలు మాత్రం తీసుకోవద్దన్నారు. అధికారం, పదవి వస్తాయి.. పోతాయి కానీ మనుషుల మధ్య ద్వేషాలను పెంచే రాజకీయాలను మాత్రం ఎవరు ఆశ్రయించవద్దని కోరారు. ఆ రకంగా చేయటం వల్ల తాత్కాలికంగా ప్రయోజనం ఉంటుందని ఆశించినా.. భావించినా.. అంచనా వేసినా.. దీర్ఘకాలంలో అది తప్పు అవుతుందని, నష్టం జరుగుతుందని మాత్రం విజ్ఞప్తి చేయదలిచానని తెలిపారు. జిల్లాలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి లేదన్నారు. జిల్లా పారిశ్రామికంగా వ్యవసాయపరంగా మరింతగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్లు, డివైడర్లు అభివృద్ధిలో భాగమైనా వాటితోనే సరిపోదు అన్నారు. ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. లక్ష్యం మేరకు సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయాలన్నారు. ఉమ్మడి జిల్లాలో దళితులు, గిరిజనులు అత్యధికంగా ఉన్నారని తెలిపారు. అటువంటి ఈ జిల్లాలో నియోజకవర్గానికి కేవలం 500 దళిత బంధు యూనిట్లు సరిపోవు అన్నారు. పోడు పట్టాల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న చర్యల్లో చాలా లోపాలు ఉన్నాయని తెలిపారు. 36 సంవత్సరాలుగా స్థానికంగా నివాసం ఉంటేనే పట్టాలిస్తామనడంలో అర్థం లేదన్నారు. టిఆర్ఎస్ తో స్నేహపూర్వక వాతావరణాన్ని కొనసాగిస్తూనే.. జిల్లా అభివృద్ధికి సూచనలు చేయాలని పార్టీ జిల్లా కమిటీకి సూచిస్తున్నట్లు చెప్పారు. తప్పుడు రాజకీయాలు జిల్లా అభివృద్ధికి, భవిష్యత్తుకు మంచిది కాదన్నారు. అందుకే తప్పుడు రాజకీయాల వైపు వెళ్లొద్దని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ పునరుత్తేజాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు, వై విక్రమ్, బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, కల్యాణం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

# లక్ష్యం దిశగా కస్తూరిబా బాలికల విద్యాలయం

## -చదువుతోపాటు వివిధ పోటీల్లో ప్రతిభ



**ఏన్కూర్,జనవరి 4 (విజయం న్యూస్)**

ఏన్కూర్ లోని కస్తూరి గాంధీ బాలికల విద్యాలయం లక్ష్యం దిశగా ముందడుగులు వేస్తున్నది. ఇక్కడి బాలికలు చదువుతోపాటు వివిధ పోటీల్లో కూడా తమ ప్రతిభను కనబరుస్తూ పలువురి ప్రశంసలను అందుకుంటున్నారు. ఈ విద్యాలయంలో ఆరవ తరగతి నుంచి ఇంటర్ వరకు 330 మంది బాలికలు విద్యనభ్య సిసున్నారు. వీరికి కావలసిన వసతులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సరిపడ తరగతి గదులను నిర్మించింది. దీనికి అనుగుణంగానే ఈ విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ , ఉపాధ్యాయునులు బాలికలపై చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ప్రతి ఏటా పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారు. నిరంతర బోధన, పర్యవేక్షణ ఫలితంగా బాలికలు చదువులో తమ ప్రతిభ కనబరుస్తున్నారు. ఇది ఇలా ఉంటే చదువుతోపాటు బాలికలు వ్యాసరచన, క్విజ్, కరాటే పోటీల్లో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బహుమతులను అందుకుంటున్నారు. విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మాక్ పార్లమెంట్ తదితర వాటిల్లో కూడా బాలికలు ప్రతిభను కనబరుస్తున్నారు. పండుగల సమయాల్లో ఈ విద్యాలయంలో పండగ వాతావరణం కల్పిస్తూ బాలికల్లో ఆనందోత్సవాలు నింపుతున్నారు. బాలిక ఆరోగ్యం పై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. విద్యాలయం ప్రత్యేక అధికారి ఉషారాణి, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ జర్పల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయునులు ప్రత్యేక చొరవ, కృషితో బాలికలు రాణిస్తూ , ప్రతిభ కనబరుస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు.





# మహిళా సాధికారిత కై సావిత్రిబాయి పూలే సంకల్పం అనిర్వచనీయం

**-తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్.**

**-సింగరేణి బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడకలు .**

**మణుగూరు జనవరి 4( విజయం న్యూస్)**

మహిళ జ్ఞాన సముపార్జనతోటే సమాజంలో అంధకారం తొలగిపోతుందని వారిలో అక్షర జ్యోతులు వెలిగించేందుకు అహర్నిశలు శ్రమించిన నాటి సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే సంకల్పం నేటి మహిళకు స్ఫూర్తిదాయకమని .సింగరేణి బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏరియా అధ్యక్షులు పీకే ఓసి ప్రాజెక్ట్ అధికారి తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ అన్నారు, సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల సందర్భంగా సింగరేణి బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇల్లందు క్లబ్ లో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, కార్యక్రమానికి ముందు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమెను స్మరించుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు కేవలం మగవారికి మాత్రమే అన్న రోజుల్లో ఆడవాళ్లు కూడా ఎందులో తీసిపోరు అని అమే చదువుతోనే దేశ పురోగతి సాధ్యం అని ఇల్లాలి చదువు ఇంటికి వెలుగని చాటి చెప్పి వారిని



ప్రోత్సహించిన చరిత్ర ఆమెదని సావిత్రిబాయి పూలే సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. అనంతరం సింగరేణి ఏరియా హాస్పిటల్ మాజీ స్టాఫ్ నర్స్ సామాజిక కార్యకర్త కన్నమ్మ ను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు,అలాగే సింగరేణి బిసి ఉద్యోగుల హక్కుల సాధన కొరకు సింగరేణి బిసి లైజన్ ఆఫీసర్ నియామకం కొరకు బిసి ఉద్యోగులు ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓ మదార్ సాహెబ్ , సర్వే ఆఫీసర్ సర్వర్ నబి షేక్ అబ్దుల్ రవూఫ్ , దాసి వీరభద్రయ్య , సురేష్ ఎండీ అమీనుద్దీన్, చెరుకు వెంకటేశ్వర్లు, గుండాల ఉపేందర్ , ఎంవి శ్రీనివాస్,బుర్రా వెంకటేశ్వర్లు గౌడ్, సేవా కార్యదర్శి శ్రీమతి షాకీరా , సంధ్య, శోభ,సత్యవతి రమ, పాల్గొన్నారు.

# బదిలి వైద్యాధికారికి వీడ్కోలు

**కరోనా సమయంలో ఎనలేని కృషి చేసిన అధికారిక గుర్తింపు.**

**మండల ప్రజలకు రుణపడి ఉంటా నవ్య కాంత్.**

**తల్లాడ జనవరి 5 విజయం న్యూస్:**

తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం శ్రీ మహాలక్ష్మి కళ్యాణ మండపం నందు మండల పరిషత్ అధ్యక్షులు దొడ్డా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, మండల పరిషత్ అభివృద్ధి అధికారి భిమిరెడ్డి రవీంద్రా రెడ్డి అధ్యక్షతన డా నవ్యకాంత్ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సంద్భంగా దొడ్డా శ్రీనివాసరావు మాట్లాడుతూ మండల వైద్యాధికారిగా మండల ప్రజలకి విశేష సేవలు అందించారని, కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ఎనలేని సేవ చేశారని కొనియాడారు, ప్రతి పేద వానికి కార్పొరేట్ వైద్యం అందించారని ప్రజా ప్రతినిధుల మొదలుకొని సామాన్య ప్రజల వరకు అందరినీ సమాన దృష్టితో చూసి వారికి వైద్య సేవలు అందించారని తెలియజేశారు, ప్రభుత్వ పథకాల్లో భాగంగా గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ దవాఖానలో ప్రసవం చేయించుకోవడం తద్వారా వచ్చే కెసిఆర్ కిట్లు వారికి అందించుటలో చాలా బాగా పని చేశారని కొనియాడారు, తదుపరి సన్మాన గ్రహీత డాక్టర్ నవ్యకాంత్ మాట్లాడుతూ ఈ జన్మలో ఈ తల్లాడ ప్రాంతాన్ని ప్రజలని మర్చిపోలేని , ప్రజా ప్రతినిధులు నాకు సహకరించిన విధానానికి వారికి నా జన్మాంతం ఋణ పడి యుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు నాయకులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా వారి ఆధ్వర్యంలో రక్త దానం

**బూర్గంపహాడ్,డిసెంబర్ 04(విజయం న్యూస్ )**

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడేందుకు రక్తదానానికి మించిన గొప్పదానం మరొకటి లేదని ఐటీసీ అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా వారి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని నిర్వహిచారు. ఈ కార్యక్రమాన్ని ఐటీసీ యూనిట్ హెడ్ సిద్ధార్థ్ మహంతి చేతుల మీదుగా ప్రారంబించడం జరిగింది. ఈ సందర్భంగా మొత్తం 150 మంది రక్త దానం చేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు టీ యస్ భాస్కర్ రావు, రోటరీ క్లబ్ కార్యదర్శి డా.టి విజయ్ కుమార్, డా.టీ.నిఖిల్, డా. అమృతా సింధు, మర్దానా శ్రీను,చంగాల్ రావు,బాషా, మురళి, శ్రీనివాస్, రొట్రాక్టర్ నంతియ ,వెల్నెస్ , గాయత్రి, వినయ్, సుధాకర్ రెడ్డి,వి.వి.యన్. ప్రసాద్,మురళి, దిలీప్,యు వి రావు,దుర్గా ప్రసాద్ ,మహేశ్వర రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

# స్పందించిన సర్పంచ్ - సమస్యకు పరిష్కారం






**ఏన్కూర్, జనవరి 4 (విజయం న్యూస్)**

మండల పరిధిలోని గార్లఓడ్డు గ్రామంలో నెలకొన్న సమస్య తన దృష్టికి రావడంతో ఆ గ్రామ సర్పంచ్ భూక్య కాంతి బాలాజీ తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించారు. ఆ గ్రామ ఎస్సీ కాలనీలో ఇరువైపుల ఉన్న ముళ్ళ చెట్లు, వెదురు కంప, విద్యుత్ లైన్ల పై, అక్కడ నివసిస్తున్న ప్రజల ఇళ్ల మీదకి రావడం వలన కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. వార్డు మెంబర్ వెంపటి రాణి సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే స్పందించిన సర్పంచ్ ఆ సమస్యను పరిష్కరించారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాంతి బాలాజీ తో పాటు ఉపసర్పంచ్ పటాన్ మజీద్ ఖాన్, వార్డు మెంబర్ రాణి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# టిఎల్ఎం మేళా విజయవంతం

**ఏన్కూర్, జనవరి 4 (విజయం న్యూస్)**

జిల్లా అధికారుల సూచన మేరకు బుధవారం ఏన్కూర్ లోని హైస్కూల్లో జరిగిన టిఎల్ఎం మేళ కార్యక్రమం విజయవంతం అయింది. ఈ మేళాలో అన్ని పాఠశాలల వారు తయారు చేసిన బోధనోపకరణాలను ప్రదర్శించారు. మంచి ఫలితం చూపించిన, మంచి బోధనోపకరణాలు చేసిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయరాజు, మండల నోడల్ ఆఫీసర్ శర్మ, ప్రధానోపాధ్యాయురాలు శైలా, ఉష ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, సీఆర్పీలు పాల్గొన్నారు. మొదటి బహుమతి యుపిఎస్ రాయమాదారం, రెండవ బహుమతి యుపిఎస్ నాచారం, మూడవ బహుమతి యుపిఎస్ కేసు పల్లి పాఠశాలలకు అందజేశారు. తొలిమెట్టులో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది.



# గోదావరి ముంపు బాధితుల పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించిన ఐఎఫ్టియు

## గిరిజన అభివృద్ధి నిధులు వారికే కేటాయించాలి

**బూర్గంపహాడ్, డిసెంబర్ 04(విజయం న్యూస్ )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం కృష్ణ సాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని మణుగూరు కొత్తగూడెం ప్రధాన రహదారి పక్కనే వరద బాధితులకు, ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని తాత్కాలిక శిబిరాలు ఏర్పాటు చేసుకొని నిరసన ఆందోళన నిర్వహిస్తున్న ఇండ్లు లేని నిరుపేదల పోరాటానికి ఐఎఫ్టియు మణుగూరు ఏరియా కమిటీ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించింది. ఐఎఫ్టియు అనుబంధ గోదావరి లోయ బొగ్గు గాని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ డి నాసర్ పాషా మాట్లాడుతూ కని వినని రీతిలో ఇటీవల గోదావరి భారీ ప్రళయం సృష్టించిందని అనేక గ్రామాలు జలమయం అయ్యాయని, అనేకమంది ప్రజలు నిరాశ్రయులు అయ్యారని, కట్టుబట్టలతో చెట్ల కింద పుట్ట కింద తల దాచుకున్నారని, ఆపన్న హస్తాల కోసం అన్నమో రామచంద్ర అంటూ అలమటించారని, ఈ నేపథ్యంలో గ్రామాల ప్రజలకు శాశ్వత సమస్య పరిష్కారం చూపిస్తారని వారికి పక్కా ఇల్లు మంజూరు చేస్తారని భద్రాచలం వరద ప్రాంత పర్యటనకు వచ్చిన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారని, అట్టి హామీని అమలు చేయాలని, గిరిజన అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి కూడా వాటిని దారి మళ్లించారని ఆ సొమ్ము తో గిరిజన పేద ప్రజల ఇళ్ల నిర్మాణం కోసం కేటాయించాలని నిరాశ్రయులు ఆందోళనలు చేస్తున్నారని వీరికి సిపిఐ ఎంఎల్




న్యూడెమోక్రసీ అండగా నిలబడిందని, ఐ ఎఫ్ టి యు కూడా తమ సంపూర్ణ మద్దతును ఈ సందర్భంగా ప్రకటించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి హామీ ప్రకారం ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. వాళ్ల ఖర్చుల కోసం వ్యక్తిగతంగా ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం ఆయన ప్రకటించారు. నిరుపేదల పోరాటానికి దాతలు కూడా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు మిడిదొడ్ల నాగేశ్వరరావు,మణుగూరు ఏరియా అధ్యక్షులు ఏ మంగిలాల్ సామాజిక కార్యకర్త నల్లమోతు సురేష్, న్యూ డెమోక్రసీ, పోరాట కమిటీ నాయకులు ముత్యాల సత్యనారాయణ, జక్కం కొండలరావు, బట్టు రవి, ఇర్ప మనోజ్, సున్నం భూలక్ష్మి, సుజాత, ఎట్టి లక్ష్మణ్, భద్రమ్మ, అనంతలక్ష్మి, అలివేలు తదితరులు పాల్గొన్నారు

# విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి పై కేసు నమోదు

**కారేపల్లి జనవరి4 (విజయం న్యూస్):**

ఆబ్కారీ అధికారుల విధులకు ఆటంకపరిచిన మేకలతండకు చెందిన గుగులోతు రవీందర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.రామారావు తెలిపారు. కారేపల్లి అబ్కారి స్టేషను ఎస్ఐ వెంకట రమణ అధ్వర్యములో మంగళవారం మేకలతండాలోని బాణోత్ రవిందర్ ఇంటిపై దాడిచేసి గుడుంబా స్వాదీనం చేసుకోగా పక్కఇంటి గుగులోత్ రవిందర్ ఆకారణముగా అబ్కారి అధికారులను దుర్భాషలాడి విధులను ఆటంకపరిచినాడని ఫిర్యాదు చెయ్యగా కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు విధినిర్వహణలో ఉండగా, దుర్భాషలాడిన, బెదిరించిన, దాడికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదవుతాయని రెండేండ్ల వరకు శిక్షలుంటాయని తెలిపారు .

# అగ్నిప్రమాద కుటుంబానికి విరాళాలు అందజేత



**అశ్వాపురం, జనవరి 4, (విజయం న్యూస్)**

మండలంలోనిమల్లెలమడుగు గ్రామానికిచెందిన గుంజాల కృష్ణ కుటుంబానికి చెందిన ఇల్లు ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్నికి అయినది. సర్వం కోల్పోయి కట్టు బట్టలతో మిగిలిన ఆ నిరుపేద కుటుంబానికి బుధవారం గ్రామస్తులు విరాళాలుగా అందజేసిన రూ 15,200 బాధిత కుటుంబానికి సర్పంచ్ కోడి కృష్ణవేణి అందజేశారు. వారితోపాటు దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు,శివకామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చే శ్వర రావు బట్టలు, వంట గిన్నెలు, బియ్యం, నిత్యావసర వస్తువులు వితరణగా అందజేశారు. హెవీ వాటర్ ప్లాంట్ ఉద్యోగి ఎమ్ వెంకటేశ్వర్లు, రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కొడాలి వెంకటేశ్వర్లు కలిసి వెయ్యి రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది గురు కృష్ణ, శివకామేశ్వరి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మకత వెలికి తీసేందుకే టిఎల్ఎం ప్రదర్శన



**కామేపల్లి జనవరి 04 (విజయం న్యూస్)**

విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే టి ఎల్ ఎం ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు కామేపల్లి ఎంపీపీ బానోతు సునీత, జడ్పీటీసీ వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్ ,ఎంఈవో కె వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని గోవింద్రాల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన టి.ఎల్.ఎమ్ ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రదర్శన వారు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదవడమే కాకుండా ప్రాక్టికల్ నాలెడ్జి కూడా ఉండాలని ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్దేశించిందని సైన్స్ ఆర్ట్స్ క్రాఫ్స్ విభాగాల్లో వారిలో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమైయ్యే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న బోధించే తీరును ప్రశ్నించారు. ప్రతిభ కనపర్చిన ఉపాద్యాయులకు ఉపాద్యాయులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవినాయక్, ఎంపీటీసీ సునీత లక్ష్మీ నారాయణ, క్లస్టర్ హెచ్ ఎం జెట్టి రాంబాబు,వివిధ ఉపాధ్యాయ సంఘం నేతలు మారగాని నారాయణ, కుమార స్వామి, మాలోతు రామారావు, మున్వార్ ,గుడిపుడి శ్రీనివాసరావు, నరసింహారావు, శ్యామ్ సుందర్ శ్రీనివాసరావు, రమేష్,బన్సీలాల్ ,తదితరులు, పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలు వెంటనే చెల్లించాలి

**మణుగూరు, జనవరి 04 (విజయం న్యూస్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలు వెంటనే చెల్లించాలని బీఎస్పీ పార్టీ పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ అలెంకోటి బుధవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అలెం కోటి మాట్లాడుతూ... ఔట్సోర్సింగ్ కార్మికులకు 21 నెలలుగా జీతాలు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఘాటుగా విమర్శించారు కార్మికులు గత్యంతరం లేని పరిస్థితుల్లో గత రెండు రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారని పేర్కొన్నారు,ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు.వెంటనే ఆదివాసి విద్యార్థి విద్యార్థినీలకు పరిష్కారం చూపాలని తెలిపారు.కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హాస్టల్లో పనిచేస్తున్న కార్మిక వర్గానికి ఎన్నో ఇబ్బందులు ఉన్నాయని పేర్కొన్నారు.

ఇంటి అద్దెలు, పాల బిల్లులు, కరెంటు బిల్లులు,పిల్లల స్కూలు ఫీజులు,తదితర వాటితో రెండు సంవత్సరాలుగా ఇబ్బందులకు గురి చేయటం తగునా అని ప్రశ్నించారు.దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రం అంటూ ప్రగల్ బాలు పలుకుతూ..కష్టం చేసిన కార్మికులకు వేతనాలు ఇవ్వలేని ప్రభుత్వాకి సిగ్గు సిగ్గు అని పేర్కొన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నలుగురు గిరిజన ఎమ్మెల్యేలు ఉండి జిల్లా చైర్మన్ కూడా ఆదివాసి గిరిజన దై ఉండి ఇన్చార్జి



మినిస్టర్ ఉండి,%xుణూ% ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న గిరిజన అవుట్ సోర్సింగ్, డైలీవేజ్ వర్కర్లకు న్యాయం చేయటంలో ఘోరంగా విఫలమయ్యారని దుయ్యబట్టారు.వెంటనే వేతనాలు చెల్లించకుంటే అధికార పార్టీ ప్రజా ప్రతినిధులను అడ్డుకుంటామని హెచ్చరించారు.మరియు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయాన్ని %దీూ% పార్టీ ఆద్వర్యంలో ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో %దీూ% నాయకులు మడకం శ్రీను,కొమరం శ్రీను,కొమరం సైదులు, సోంబాబు ఈ నిరవదిక సమ్మెకు లిజాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘంలి భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శిగొగ్గల ఆర్కే దొర తదితరులు పాల్గొన్నారు.

# వనదేతలను దర్శించుకున్న డిఎంఎచ్వో అల్లెం అప్పయ్య..

**తాడ్వాయి జనవరి 04 (విజయం న్యూస్):-**

నూతన సంవత్సరం అడుగు పెట్టిన సందర్భంగా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ , పగిడిద్దరాజు గోవిందరాజులను డిఎంహెచ్ఓ అల్లం అప్పయ్య వనదేతలను సందర్శించి దర్శించుకున్నారు. బుధవారం వచ్చిన డిఎంఎచ్వో వనదేతలకు పూలు, పండ్లు మరియు పసుపు, కుంకుమ,చీరె సారే, కొబ్బరికాయలు బంగారం (బెల్లం) సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోవు రోజులలో పజలందరు ఎలాంటి ఆపద రాకుండా ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని అమ్మవాలను మనస్పూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.



# వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం .

అశ్వాపురం, జనవరి 4, (విజయం న్యూస్)

మండల కేంద్రంలోని చవిటిగూడెం నకు చెందిన షేక్ షాజీదా గత కొంతకాలంగా అనారోగ్యం తో బాధ పడుతున్న విషయం తెలుసుకొని ఆమె వైద్య ఖర్చులు నిమిత్తం ముస్లిం మైనార్టీ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో బుధవారం రు. 5000 ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలొ ముస్లిం మైనారిటీల సంక్షేమ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ యకూబ్ అలీ, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్ పాషా, మండల అధ్యక్షులు షేక్ సత్తార్, ఉపాధ్యక్షులు షేక్ అంజాద్ పాషా, ఆర్గనైజయింగ్ సెక్రటరీ షేక్ అబ్దుల్ అజీజ్, కోశాధికారి మొహమ్మద్ నాగుల్ పాషా, కార్యవర్గ సభ్యులు, షేక్ అబ్దుల్ భారీ, మొహమ్మద్ అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.



vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

# గాయాలపాలైన జర్నలిస్టుకు టియుడబ్ల్యూజె స్నేహ హస్తం

**రెండవ దఫా ఐదు అంతస్తుల భవనం నుంచి బాధితున్ని మోసుకు వచ్చిన జర్నలిస్టులుఆకుతోట ఆదినారాయణ బృందానికి అభినందనలు తెలిపిన బాధితుడి కుటుంబ సభ్యులు**

**ఖమ్మం జనవరి 4(విజయంన్యూస్):**
ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై, తీవ్ర గాయాలు పాలైన రఘునాథపాలెం మండల వార్త విలేకరి పాశం వెంకటేశ్వర్లు కు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి.జె.ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ సారాధ్యంలోని జర్నలిస్టుల బృందం మరో మారు స్నేహస్తం అందించారు. ఖమ్మంలోని చైతన్య నగర్ లో నివాసం ఉంటున్న ఐదు అంతస్తుల అపార్ట్మెంట్ నుంచి బాధితున్ని భుజాలపై స్ట్రక్చర్ సహాయంతో మోస్తూ కిందకు దించి అనంతరం శ్రీ రక్ష ఆసుపత్రికి బుధవారం తరలించారు. బాధితునికి ఆసరాగా ఎవరు లేకపోవడంతో ఆకుతోట ఆదినారాయణ తన యూనియన్ సభ్యులను అప్రమత్తం చేసి తోటి జర్నలిస్టు పాశం వెంకటేశ్వర్లకు అండగా నిలిచారు. వారం క్రితం ఇందిరానగర్ చర్చి వద్ద నుంచి స్కూటీపై ఇంటికి వెళుతుండగా వెనుక నుంచి గుర్తుతెలియని ద్విచక్ర వాహనం బలంగా ఢీకొట్టడంతో తొంటి వద్ద పాశం వెంకటేశ్వర్లకు ఎముక విరిగింది. వైద్యులు అన్ని పరీక్షలు చేసి ఆపరేషన్ పూర్తి చేశారు. దాదాపు 45 రోజులు పాటు ఎటు కదలకుండా ఉండాలని, ఏదైనా తేడా వస్తే ఆపరేషన్ ఫెయిల్ అయ్యే ప్రమాదం ఉందని వైద్యులు వెల్లడించిన విషయం తెలిసిందేకాగా ఆపరేషన్ అనంతరం బాధితున్ని తన ఇంటికి చేర్చే క్రమంలో ఐదు అంతస్తుల భవనం పైకి భుజాలపై మోసుకు తీసుకువెళ్లిన విషయం తెలిసిందే. వైద్యుల సూచన మేరకు వారం తర్వాత బాధితున్ని తను నివాసం ఉంటున్న ఐదు అంతస్తుల భవనం పై నుంచి



భుజాలపై మోస్తూ మరో మరో కిందకు దింపి ఎటువంటి ఆటంకం లేకుండా ఆస్పత్రికి చేర్చి అక్కడ వైద్య పరీక్షలు ముగిసిన అనంతరం తిరిగి బాధితున్ని ఐదు అంతస్తుల అపార్ట్మెంట్ పైకి తీసుకువెళ్లి మానవతాన్ని చాటుకున్నారు. ఇదే తరహా లోనే వైద్య పరీక్షలకు రావాలని డాక్టర్లు సూచించారు. బాధితుడు క్షేమంగా కోలుకునే వరకు అండగా ఉంటామని ఆకుతోట ఆదినారాయణ భరోసా ఇవ్వడంతో బాధితుడి కుటుంబ సభ్యులు అందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఉపాధ్యక్షులు టిఎస్ చక్రవర్తి, సహకార దర్శి ఎస్ కే జానీ పాషా, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి కొరకొప్పల రాంబాబు, సహాయ కార్యదర్శి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, నగర అధ్యక్ష కార్యదర్శులు బాలభత్తుల రాఘువ, అమరవరపు కోటేశ్వరరావు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్, నాయకులు శ్రీధర్, రామకృష్ణ, పి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాద దంపతులపై దాడి

## తీవ్రంగా ఖండించిన బార్ అసోసియేషన్

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**
ఖమ్మం కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాది మోజెస్ క్రిస్టఫర్, మరియు అతని భార్య పై కొందరు వ్యక్తులు విచక్షనా రహితంగా దాడికి పాల్పడ్డారు. గత నెల 24 క్రిష్టఫర్ నివాసం ఉంటున్న అపార్టమెంట్‌లో ఉన్న సమస్యల పై చర్చించేందుకు సమావేశమయ్యారు. పై ప్లాట్‌లో ఉంటున్న వారి నీళ్లు కిందకు జారుతున్నాయనే ఫిర్యాదు పరిష్కారం కొరకు సమావేశం అయ్యారు. కాగా అదే అపార్టమెంట్‌లో కిరాయికి ఉంటున్న వారు బయట వ్యక్తులను సమావేశానికి పిలిపించి, కుర్చీలో కూర్చొని సమాధానం చెబుతున్న క్రిష్టఫర్ పైన మొదట విచక్షణా రహితంగా, సున్నిత అవయవాల పై దాడి చేశారు. అడ్డు వచ్చిన ఆయన భార్యను కూడా మెడ పై నెట్టి దెబ్బలు కొట్టారు. ఈ ఘర్షణ చాలా సేపు జరిగింది. అదే అపార్టమెంట్ నివాసులు అడ్డుకున్నా ఆగకుండా అరాచకం సృష్టించారు. ఈ దాడి ఘటన మొత్తం సీసీ టీవీలో రికార్ట్ అయింది. సదరు సీసీ టీవీ ఫూటేజీ తీసుకొని క్రిష్టఫర్ దంపతులు డిసెంబర్ 24న స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ నిందితుల పై ఎటువంటి చర్యతీసుకోలేదంటూ బార్ అసోసియేషన్‌లో ఫిర్యాదు చేయగా, బార్ అసోసియేషన్ స్పందించింది. న్యాయవాదులంతా టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని క్రిష్టఫర్‌కు మద్దతుగా నిలిచారు. దాడికి పాల్పడిన వ్యక్తుల పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల సమక్షంలో సబ్ ఇన్స్‌పెక్టర్ మేడా ప్రసాద్ ఫిర్యాదును స్వీకరించి ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. 294బి, 307, 506, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ల కింద కేసు నమోదు చేశారు.



**దాడి హేయం: ముక్త కంఠంతో ఖండిరచిన న్యాయవాదులు**

ఒక వైపు న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేస్తుంటే మరోవైపు న్యాయవాదల పై దాడులు పెరిగిపోతున్నాయని న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేశారు. బార్ అసోసియేషన్‌ను ఫిర్యాదు చేయగానే స్పందించిన న్యాయవాదులు సంఘటితంగా పోలీస్ స్టేషన్‌కు చేరుకొని కేసు నమోదు చేయించే వరకు న్యాయవాద దంపతులకు మద్దతుగా నిలిచారు. పాల్గొన్నవారిలో అడ్వకేట్లు మేకల సుగుణారావు, స్వర్ణకుమారి, ఆనంద్, మర్రి ప్రకాష్, చార్లెస్ వినయ్, అయితగాని జనార్ధన్, స్వప్న, కన్నాంబ, ఎక్కిరాల రాంబాబు, తాళ్లూరి దిలీప్, పవన్, వెంకట నారాయణ, గుప్తా, వరుణ్, ఎన్ వెంకటా చారి, విజయశాంతిలతో బాటు పలువురు న్యాయవాదులు సంఘటితంగా నిలిచారు.

# ఆర్థిక భరోసా భద్రత శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ తో సాధ్యం

## కారేపల్లి సిఐ ఆరీఫ్ ఆలీఖాన్

**కామేపల్లి జనవరి 04 (విజయం న్యూస్)**
ఆర్థిక భరోసా భద్రత శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ తోనే సాధ్యం అవుతుందని కారేపల్లి సిఐ ఆరిప్ అలీఖాన్ అన్నారు. బుధవారం మండలంలోని కొత్త లింగాల గ్రామానికి చెందిన గంపల గురవయ్య శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో ఆరు నెలల క్రితం 21000 పాలసీ తీసుకున్నారు. ఇటీవల ఆ వ్యక్తి మృతి చెందడంతో నామిని అయినా అతని భార్య నాగమణికి 3 ,70, 500 వేల రూపాయల చెక్కును సీఐ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐ మాట్లాడుతూ కోవిడ్ వచ్చిన దగ్గర నుండి ఎప్పుడు ఏం జరుగుతుందో లైఫ్ కు గ్యారెంటీ లేకుండా పోయిందని తెలిపారు. ప్రజలు తాము సంపాదించుకుంటునే అందులో కొంత మొత్తం పొదుపు చేయాలని అది జీవితానికి ఆర్థిక భద్రత ఇస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డివిజనల్ మేనేజర్ కె చిరంజీవి ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ పిన్ని సురేష్, స్థానిక సర్పంచ్ బొడ్డు కాంతమ్మ , ఎంపీటీసీ సభ్యులు రాంరెడ్డి జగన్నాథరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎగ్జిక్యూటివ్ లు రాంబాబు ,నాగేశ్వరరావు, వెంకటకృష్ణ ,గాంధీ పలువురు డెవలప్మెంట్ ఆఫీసర్లు, ఏజెంట్లు పాల్గొన్నారు.




# స్వర్గీయ శోభాదేవికి నివాళులర్పించిన ఎంపీ రవిచంద్ర



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**
సికింద్రాబాద్ నివాసి పుల్లా నరసింగరావు సతీమణి, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కోశాధికారి విష్ణు జగతి అత్తమ్మ స్వర్గీయ శోభాదేవికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఘన నివాళులర్పించారు. ఆమె ఇటీవల మృతి చెందగా, సికింద్రాబాద్ న్యూబోయినపల్లిలో బుధవారం దశదిన కర్మ జరిగింది. ఈ కార్యానికి ఎంపీ రవిచంద్ర హాజరై ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. శోభాదేవి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు, కుటుంబ సభ్యులు,బంధుమిత్రులను ఎంపీ వద్దిరాజు పరామర్శించారు. బిసి సంక్షేమం, ఆహార,పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ తండ్రి గంగుల మల్లయ్య మృతి పట్ల వారి సమీప బంధువు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణవార్త తెలిసిన వెంటనే మంత్రి కమలాకర్ కు,వారి అన్నదమ్ములు, కుటుంబ సభ్యులకు కు ఫోన్ చేసి పరామర్శించి, తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గంగుల కుటుంబ సభ్యులకు ఎంపీ రవిచంద్ర తన ప్రగాఢ సంతాపాన్ని,సానుభూతిని తెలిపారు. మల్లయ్య పవిత్ర ఆత్మకు శాంతిని చేకూరాలని ఎంపీ వద్దిరాజు భగవంతున్ని ప్రార్థించారు.

# ఇనుగుర్తికి క్రీడా సామాగ్రిని అందజేసిన శ్రేయోభిలాషి ట్రస్ట్



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**
మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శ్రేయోభిలాషి ట్రస్ట్ వ్యవస్థాపక ఛైర్మన్ విష్ణు జగతి క్రీడా సామాగ్రిని అందజేశారు. నగరంలో బుధవారం అదే గ్రామానికి చెందిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చేతుల మీదుగా ట్రస్ట్ ఇనుగుర్తి మండల సమన్వయకర్త వద్దిరాజు పెద్ద వెంకన్నకు అందజేశారు. శ్రేయోభిలాషి ట్రస్ట్ ఇనుగుర్తి మండలాన్ని దత్తత తీసుకోవడం జరిగింది,ఇందులో భాగంగా విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకునేందుకు గాను ఈ సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సమన్వయకర్తలు దోసపాటి గోపాల్,వద్దిరాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మధిర సీఐ మురళి టీమును అభినందించిన ఖమ్మం సిపి విష్ణు ఎస్ వారియర్

**ఖమ్మం(మధిర), జనవరి4(విజయంన్యూస్)**
ఖమ్మం పోలీస్ హెడ్ కోటర్స్ లో 22 రోజులుగా నిర్వహించిన పోలీస్ దేహ దారుఢ్య పరీక్షలు విజయవంతంగా పూర్తి చేయటంలో సహకారం అందించిన మధిర సిఐ ఒడ్డేపల్లి మురళిని ఖమ్మం సిపి విష్ణు ఎస్ వారియర్ అభినందించారు. ఈవెంట్లు సజాగా సజావుగా సాగేందుకు సీఐ మురళి టీం కి అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేసినందుకు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మురళీ టీమ్ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ సీపీకి ధన్యవాదాలు తెలిపారు.



# జడ్పీలో ప్రశ్నల వర్షం

## విద్యాశాఖపై మండిపడిన జడ్పీ సభ్యులు తప్పకుండా జాగ్రత్తలు తీసుకుంటామని, న్యాయం చేస్తామన్న : జడ్పీ చైర్మన్




**ఖమ్మం, జనవరి 4(విజయంన్యూస్):**
జడ్పీలో సభ్యులుప్రశ్నల వర్షం కురిశాయి. సభ్యులు పదేపదే ప్రశ్నలు అడగటంలో స్పందించిన జడ్పీచైర్మన్ తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామినిచ్చారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ అన్నారు. బుధవారం జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశాన్ని చైర్మన్, జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. సమావేశంలో విద్యుత్, గ్రామీణాభివృద్ధి, విద్య, కంటి వెలుగు కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణకు జిల్లాలో 55 బృందాలను ఏర్పాటు చేసినట్లు, 18 జనవరి న ప్రారంభించి, 100 రోజులు పనిదినాల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయుటకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు గ్రామీణ ప్రాంతాల్లో 300, పట్టణ ప్రాంతాల్లో 400 మందికి స్క్రీనింగ్ చేయనున్నట్లు ఆయన అన్నారు. ఏ గ్రామంలో, ఏ ప్రదేశంలో, ఏ రోజున కంటి వెలుగు శిబిరం నిర్వహించేది ముందస్తుగా ప్రజలకు టాం టాం ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ప్రజాప్రతినిధులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. రాష్ట్రంలో రైతులకు ఉచిత 24 గంటల విద్యుత్ సరఫరాకు 5 సంవత్సరాలు అయిందని అన్నారు. లూజ్ వైర్, రోడ్ల నిర్మాణం సందర్భంగా విద్యుత్ స్తంభాల విషయమై చర్యలు తీసుకోకపోవడంతో రోడ్ల మధ్యలో స్తంభాలు వస్తున్నాయని వీటిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. వైకుంఠదామాల్లో విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రజాప్రతినిధులు లేవనెత్తిన విద్యుత్ సమస్యలపై అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. కోవిడ్ కారణంగా విద్యార్థులు దాదాపు రెండు సంవత్సరాలు పాఠశాలలకు దూరం కావడంతో పాఠశాల విద్యలో తీవ్రమైన అభ్యాసన సంక్షోభం నెలకొన్నదని, దీనిని అధిగమించుటకు ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమం అమలుచేస్తున్నదని అన్నారు. తొలిమెట్టును సమర్థవంతంగా అమలుచేసి, జిల్లాను విద్యాపరంగా ప్రథమ స్థానంలో నిలుపుటకు కృషిచేయాలన్నారు. మన ఊరు-మన బడి/మన బస్తీ-మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో మౌళిక వసతులను మరింత మెరుగు పరిచే బృహత్తర కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం క్రింద జిల్లాలో మొదటి విడతగా 426 పాఠశాలలను ఎంపిక చేసి, పనులు ప్రారంభించినట్లు ఆయన అన్నారు. ఇందులో ఇప్పటి వరకు 62 పాఠశాలల్లో పనులు పూర్తి కాగా, 359 పాఠశాలల్లో ప్రగతిలో ఉన్నాయన్నారు. పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద జిల్లాకు 2022-23 ఆర్థిక సంవత్సరంనకు 81.16 లక్షల పని దినములతో రూ. 347.37 కోట్లతో లేబర్ బడ్జెట్ ను తెలంగాణ గ్రామీణాభివృద్ధి శాఖ లక్ష్యంగా ఇచ్చినట్లు ఆయన అన్నారు. ముఖ్యమంత్రి గిరివికాసం పథకం క్రింద రూ. 877.86 లక్షల నిధులు మంజూరు కాగా, ఇప్పటికి రూ. 684.47 లక్షలు ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు. వీటితో బోర్లు వేయడం, మోటార్లు అందించడం జరిగిందన్నారు. జిల్లాలో వివిధ రకాల మొత్తం 1,92,297 పించనులు మంజూరుకాగా, అక్టోబర్ 2022 మాసములో రూ. 4,263.31 లక్షల మొత్తం పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో పించను సమస్యలు ఉంటే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. సమావేశంలో పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరి మాట్లాడుతూ, కంటి వెలుగు కార్యక్రమం చాలా మంచి కార్యక్రమమని, దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొనేల చర్యలు తీసుకోవాలని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించే వారు నైపుణ్యం కల్గివుండాలని, వారికి శిక్షణ ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం చేపట్టినట్లు, ఈ దిశగా ఉపాధ్యాయులకు ఆంగ్ల బోధనలో అవగాహన కార్యక్రమం చేపట్టాలన్నారు.సమావేశంలో పాల్గొన్న ఎంపిపి, జెడ్పిటిసిలు వారి వారి ప్రాంతాల్లో సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, జెడ్పి సిఇఓ వి.వి. అప్పారావు, జిల్లా అధికారులు, ఎంపిపిలు, జెడ్పిటిసి లు పాల్గొన్నారు.



# సీఎం కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తాతామధు

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)



బీఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ని ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సీఎం కేసీఆర్ ని కలిసిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్, వైరా శాసనసభ్యులు రాములు నాయక్ తదితరులు పాల్గొన్నరు. అలాగే ఎమ్మెల్సీ తాతామదు నూతనంగా ఎంపికై బాధ్యతలు చేపట్టిన డీజీపీ అంజన్ కుమార్ ను ఆయన కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు



# మంత్రి గంగుల కమలాకర్ తండ్రి మల్లయ్య మృతి పట్ల పువ్వాడ సంతాపం

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

రాష్ట్ర బిసి సంక్షేమం మరియు ఆహార పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ తండ్రి గంగుల మల్లయ్య(87) మరణం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. మల్లయ్య మృతికి పట్ల విచారం వ్యక్తం చేశారు. తండ్రి ని కోల్పోయిన బాధలో వున్న గంగులను మంత్రి పువ్వాడ ఫోన్ ద్వారా పరామర్శించి ఓదార్చి, వారికి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. భగవంతుడు గంగుల మల్లయ్యగారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుని ప్రార్థించారు.

**నామ సంతాపం**

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తండ్రి గంగుల మల్లయ్య మృతి పట్ల బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. గంగుల తండ్రిని కోల్పోవడం అత్యంత బాధాకరం... వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మల్లయ్య ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి మానసిక ధైర్యాన్ని ఇవ్వాలని దైవాన్ని ప్రార్థిస్తున్నాను : నామ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తండ్రి గంగుల మల్లయ్య మృతి పట్ల బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. గంగుల తండ్రిని కోల్పోవడం అత్యంత బాధాకరం... వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను నామా కోరారు. మల్లయ్య ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి మానసిక ధైర్యాన్ని ఇవ్వాలని దైవాన్ని ప్రార్థిస్తున్నానని అన్నారు.

**గంగులను పరామర్శ తాతామధు**

రాష్ట్ర బిసి సంక్షేమం మరియు ఆహార పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ గారి తండ్రి గంగుల మల్లయ్య మరణం పట్ల ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ సంతాపం వ్యక్తం చేశారు. వారికి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థించారు.



# భక్తరామదాసు కళాక్షేత్రం ఘనంగా యువజనోత్సవాలు



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఈరోజు ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోగల 44 డివిజన్ భక్త రామదాసు కళాక్షేత్రం నందుయువజన మరియు క్రీడలు శాఖ.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు -2023. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పూనుకొల్లు నీరజ గారు పాల్గొని ముందుగా వివేకానంద చిత్రపటానికి పూలమాలను వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 5 న ఈ యువజన ఉత్సవాలు ఘనంగా జరుతాయిగత రెండు సంవత్సరాల నుండి కరోనా వలన నిర్వహించలేదు ఈ జనవరినెల ను యూత్ వీక్స్( యువజన వారోత్సవాలు) అంటారు. భారతదేశ సాంప్రదాయ నృత్యాలు గేయాలు జానపద సాంప్రదాయలు అంతరించి పోకూడదని జానపద నృత్యాలు జానపద గేయాలను పోటీలో నిర్వహిస్తునారు. వివేకానంద చెప్పినట్టు దలో ఉండవద్దు వందలో ఒకడిగా ఉండాలి పాటిస్తూ, ఈ పోటీల వలన ఒకరిని చూసి మరొకరు మనలో ఉన్న నైపుణ్యాన్ని మంచి ప్రదర్శనని తెలుసుకోవటానికి ఈ వేదిక ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ప్రాచీన సాంప్రదాయాలను గౌరవిస్తూ గ్రామీణ ప్రాంతాలలో జానపద నృత్యాలు జానపద గేయాలకు అంతరించి పోకూడదని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసి గ్రామీణ కళాకారులను ప్రోత్సహిస్తూ, ఇటీవల కాలంలో జానపద గాయకుడు కిన్నెర మొగిలయ్య తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ అభినందించి ఘనంగా సన్మానించి అవార్డు ను ఇవ్వటం జరిగింది.కళాకారులు అందరూ మంచి ప్రదర్శనని చేసి రాష్ట్రస్థాయిలో,నేషనల్ స్థాయిలో మొట్టమొదటి స్థానంలో ఖమ్మం జిల్లా ఉండాలని కళాకారులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా పరిషత్ చైర్మన్, లింగాల కమల్ రాజు గారు అదనపు కలెక్టర్ మధుసూదన్ రావు, ఉప మేయర్ ఫాతిమా జోహార ముక్తర్, డి ఎస్ ఓ పరంధామ రెడ్డి , నాయకులు పాల్గొన్నారు.

